www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శనివారం
04-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 103

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## జన హృదయ గళం ప్రజాపాలన లక్ష్యం!

- మెదక్ జిల్లాలో హోరెత్తిన గ్రామసభలు
- సమస్యల పరిష్కారమే పరమావధిగా అడుగులు

2



రామాయంపేట, ఏప్రిల్ 3 (సిరి న్యూస్) ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు చేర్చి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైంది. గురువారం నిర్వహించిన గ్రామసభలు కేవలం ప్రభుత్వ కార్యక్రమాలుగా కాకుండా, ప్రజా సమస్యల ప్రతిబింబాలుగా మారాయి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు లభించిన ఈ అరుదైన అవకాశాన్ని గ్రామీణులు సద్వినియోగం చేసుకున్నారు.



# హైవేపై ఇసుక మాఫియా!

- ఒక వైపు జాతీయ రహదారి విస్తరణ పనులు.. మరో వైపు ఇసుక మాఫియా దందా
- హైవేపై లారీ పక్కన లారీ.. సగం రోడ్డు ఆక్రమణ
- బీరంగూడ కామన్‌కు ఇరువైపులా అక్రమ ఇసుక వ్యాపారం
- రోడ్డుపై ఇసుక చిందర్లు.. ప్రమాదాలకు పెను ముప్పు

### అధికారుల కళ్లముందే బహిరంగ దందా

3

జాతీయ రహదారిపై ఇసుక మాఫియా బహిరంగ దందా కొనసాగిస్తుండగా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.. ఒక వైపు జాతీయ రహదారి విస్తరణ పనులు కొనసాగుతుండటంతో ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉండగా, మరోవైపు హైవేపై ఇసుక లారీల అక్రమ నిలుపుదలతో వాహనదారులకు నరకయాతనగా మారింది. రామచంద్రాపురం పరిధిలోని బీరంగూడ కామన్ నుంచి డీమార్ట్ వరకు, అలాగే బీరంగూడ కామన్ నుంచి అశోక్ నగర్ వరకు హైవేపై బహిరంగంగానే అక్రమ ఇసుక దందా కొనసాగుతోంది. బీరంగూడ కామన్‌కు ఇరువైపులా ఉదయం నుంచి రాత్రి వరకు వరుసగా ఇసుక లారీలు నిలిపివేసి అక్రమంగా ఇసుక విక్రయాలు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా రోడ్డుపైనే లారీ పక్కన లారీ ఆపి ఒక లారీ నుంచి మరో లారీకి ఇసుక మార్పిడి చేస్తున్నారు. దీంతో సగం రహదారి పూర్తిగా లారీలతో ఆక్రమించబడుతోంది. వాహనాలు వెళ్లేందుకు తగిన స్థలం లేక ట్రాఫిక్ తీవ్రంగా పెరిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతోంది.

రామచంద్రాపురం, (సిరి న్యూస్)



# పిల్లల భద్రతే భవిష్యత్తుకు భరోసా

### సరదా కాదు పిల్లల ప్రాణాలు ముఖ్యం

(గుమ్మడిదల, సిరి న్యూస్ ) వేసవి దృష్ట్యా ఒంటిపూట బడులు ఆరంభమయ్యాయి. మధ్యాహ్నం సెలవు కావడంతో పిల్లలు ఆటలాడేందుకు బయటకు వెళ్లడం సహజం. బడి వదిలగానే పుస్తకాలను మూలన పెట్టి ఇల్లు వదిలి సరదాగా ఆడుకునే పిల్లలు ఎంతోమంది ఉంటారు. అయితే ఈ సరదా వెనుక ప్రమాదాలు పొంచి ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలి. ఈత, బైక్ రైడింగ్, మండే ఎండలు చిన్నారులను ముప్పుతిప్పలు పెట్టేవిగా మారుతున్నాయి. వీటి నుంచి పిల్లలను సంరక్షించి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలపై ఉంది. ఇంటర్ పరీక్షలు పూర్తై పాఠశాలలో ఒంటిపూట బడులు ప్రారంభమైన నేపథ్యంలో పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం.

4

- చిన్నారి అడుగు పెద్ద జాగ్రత్త
- పిల్లల కోసం ప్రతి క్షణం అప్రమత్తం
- జాగ్రత్తలోనే పిల్లల రక్షణ

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

- కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా

2

రామాయంపేట, (సిరి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నో పథకాలు అమలు అవుతున్నాయి ఆమె వివరించారు.








# జన హృదయ గళం.. ప్రజాపాలన లక్ష్యం!

- **మెదక్ జిల్లాలో హోరెత్తిన గ్రామసభలు**
- **సమస్యల పరిష్కారమే పరమావధిగా అడుగులు**

**రామాయంపేట, ఏప్రిల్ 3 (సిరి న్యూస్)** ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు చేర్చి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైంది. గురువారం నిర్వహించిన గ్రామసభలు కేవలం ప్రభుత్వ కార్యక్రమాలుగా కాకుండా, ప్రజా సమస్యల ప్రతిబింబాలుగా మారాయి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు లభించిన ఈ అరుదైన అవకాశాన్ని గ్రామీణులు సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా రామాయంపేట, నిజాంపేట, చేగుంట, చిన్న శంకరం పేట వంటి మండలాల్లో ప్రజల భాగస్వామ్యం వెల్లివిరిసింది.

### వాడీవేడిగా మౌలిక వసతులపై చర్చ..

గ్రామాల్లోని మౌలిక వసతుల లేమిపై ఈ సభల్లో ప్రధానంగా చర్చ సాగింది. ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న తాగునీటి ఎద్దడి, అర్ధాంతరంగా నిలిచిపోయిన సీసీ రోడ్ల నిర్మాణం, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థల వల్ల కలుగుతున్న ఇబ్బందులను ప్రజలు అధికారుల ముందు ఏకరువు పెట్టారు. కొన్ని చోట్ల ప్రజల నిలదీతతో సభలు వాడీవేడిగా సాగినప్పటికీ, అధికారులు సంయమనంతో వ్యవహరించి ప్రతి సమస్యనూ నమోదు చేసుకున్నారు. బాధితుల నుంచి వినతులు స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి కచ్చితమైన హామీని ఇవ్వడం గమనార్హం.

### సంక్షేమ పథకాలపై అవగాహన

సమస్యల స్వీకరణతో పాటు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పులు తీసుకువస్తాయో వివరించి వారిలో భరోసా కల్పించారు. విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది.

### రైతు చైతన్యం.. పారదర్శక పాలన

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం పంటల వైవిధ్యం మరియు సేంద్రీయ సాగుపై రైతులను చైతన్యపరిచారు. విభిన్న ప్రతిభావంతులకు మోటారు వాహనాల పంపిణీ వంటి మానవీయ కోణాలను వివరించారు. గ్రామ స్థాయిలో పాలన పారదర్శకంగా, జవాబుదారీతనంతో సాగాలనే సంకల్పం ఈ సభల ద్వారా స్పష్టంగా కనిపించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలను నేరుగా ప్రజల దగ్గరకు తీసుకెళ్లడంలో ఈ గ్రామసభలు తొలిరోజే విజయవంతం కావడంతో జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.





# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

- **కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా**

**రామాయంపేట, ఏప్రిల్ 3 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నో పథకాలు అమలు అవుతున్నాయి ఆమె వివరించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో గురువారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో కాట్రియాల అన్న గ్రామాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతారని స్రవంతి రాజేందర్ గుప్తా హామీ ఇచ్చారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. త్వరలోనే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి, ఉప సర్పంచ్ బాబు నాయక్, ఐ సి డి ఎస్ స్పెషల్ ఆఫీసర్ సుజన, పాఠశాల సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఐకెపి సిబ్బంది గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# హైవేపై ఇసుక మాఫియా!

జాతీయ రహదారిపై ఇసుక మాఫియా బహిరంగ దందా కొనసాగిస్తుండగా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.. ఒక వైపు జాతీయ రహదారి విస్తరణ పనులు కొనసాగుతుండటంతో ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉండగా, మరోవైపు హైవేపై ఇసుక లారీల అక్రమ నిలుపుదలతో వాహనదారులకు నరకయాతనగా మారింది. రామచంద్రాపురం పరిధిలోని బీరంగూడ కామన్ నుంచి డీమార్ట్ వరకు, అలాగే బీరంగూడ కామన్ నుంచి అశోక్ నగర్ వరకు హైవేపై బహిరంగంగానే అక్రమ ఇసుక దందా కొనసాగుతోంది. బీరంగూడ కామన్‌కు ఇరువైపులా ఉదయం నుంచి రాత్రి వరకు వరుసగా ఇసుక లారీలు నిలిపివేసి అక్రమంగా ఇసుక విక్రయాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డుపైనే లారీ పక్కన లారీ ఆపి ఒక లారీ నుంచి మరో లారీకి ఇసుక మార్పిడి చేస్తున్నారు. దీంతో సగం రహదారి పూర్తిగా లారీలతో ఆక్రమించబడుతోంది. వాహనాలు వెళ్లేందుకు తగిన స్థలం లేక ట్రాఫిక్ తీవ్రంగా పెరిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతోంది.

రామచంద్రాపురం, (సిరి న్యూస్)

- ఒక వైపు జాతీయ రహదారి విస్తరణ పనులు.. మరో వైపు ఇసుక మాఫియా దందా
- హైవేపై లారీ పక్కన లారీ.. సగం రోడ్డు ఆక్రమణ
- బీరంగూడ కామన్‌కు ఇరువైపులా అక్రమ ఇసుక వ్యాపారం
- రోడ్డుపై ఇసుక చిందర్లు.. ప్రమాదాలకు పెను ముప్పు

## అధికారుల కళ్లముందే బహిరంగ దందా

### గంటల తరబడి ట్రాఫిక్..

ఇసుక దందా వల్ల లారీలు రోడ్డుపై ఇష్టారీతిగా గంటల తరబడి వాహనాలు నిలిచిపోతుండగా అత్యవసర సేవలకు వెళ్లే అంబులెన్సులు సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు రహదారి విస్తరణ పనులు, మరో వైపు ఇసుక లారీల దందా వల్ల హైవే ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఇక లారీల నుంచి ఇసుక రోడ్డుపై పడిపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. రోడ్డుపై చిందర్లు పడిన ఇసుక కారణంగా ద్విచక్ర వాహనాలు స్కిడ్ అవుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు జరిగినట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### నిద్రావస్థలో అధికారులు...

ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నెలవారీ మామూళ్ళ కారణంగానే అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇసుక మాఫియాపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హైవేపై జరుగుతున్న అక్రమ ఇసుక దందాను అరికట్టాలని, లేకపోతే భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు బాధ్యత ఎవరిదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.







# పిల్లల భద్రతే భవిష్యత్తుకు భరోసా

- సరదా కాదు పిల్లల ప్రాణాలు ముఖ్యం
- చిన్నారి అడుగు పెద్ద జాగ్రత్త
- పిల్లల కోసం ప్రతి క్షణం అప్రమత్తం
- జాగ్రత్తలోనే పిల్లల రక్షణ

**(గుమ్మడిదల, సిరి న్యూస్ ) వేసవి దృష్ట్యా ఒంటిపూట బడులు ఆరంభమయ్యాయి. మధ్యాహ్నం సెలవు కావడంతో పిల్లలు ఆటలాడేందుకు బయటకు వెళ్లడం సహజం. బడి వదిలగానే పుస్తకాలను మూలన పెట్టి ఇల్లు వదిలి సరదాగా ఆడుకునే పిల్లలు ఎంతోమంది ఉంటారు. అయితే ఈ సరదా వెనుక ప్రమాదాలు పొంచి ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలి. ఈత, బైక్ రైడింగ్, మండే ఎండలు చిన్నారులను ముప్పుతిప్పలు పెట్టేవిగా మారుతున్నాయి. వీటి నుంచి పిల్లలను సంరక్షించి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలపై ఉంది. ఇంటర్ పరీక్షలు పూర్తై పాఠశాలలో ఒంటిపూట బడులు ప్రారంభమైన నేపథ్యంలో పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిరి న్యూస్ ప్రత్యేక కథనం.**

## ఇంట్లో చెప్పరు...

పిల్లలకు పూర్తిగా స్వేచ్ఛనిస్తే అది వారి భవిష్యత్తు ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒంటిపూట బడుల సమయంలో పాఠశాలకు వెళ్లే చిన్నారులు ఇంటికే పరిమితం కాకుండా తోటి పిల్లలతో కలిసి సరదాలకు అలవాటుపడుతున్నారు. తల్లిదండ్రులు ఎంత చెప్పినా ఇంటిపట్టున ఉండేందుకు ఆసక్తి చూపించడం లేదు. ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్న చిన్నారులు కూడా చాలామందే ఉన్నారు. మరోవైపు వేసవి ఎండలో తిరగడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఒంటిపూట బడులు పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ కల్పించిన వెసులుబాటు అని తల్లిదండ్రులు గుర్తిస్తే ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చు.

## బైక్ దొరికితే ప్రమాదాలే...

ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాక పిల్లలు ఎక్కువ సమయం సరదాలకు కేటాయిస్తున్నారు. వేసవిలో ఇంటికి వచ్చిన వెంటనే ద్విచక్ర వాహనాలు, కార్లు ఎక్కడున్నాయో వెతుకుతుంటారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల సరదాను అడ్డుకోకుండా వాహనాల తాళాలు ఇస్తుండగా మరికొన్ని చోట్ల చిన్నారులు పెద్దలకి తెలియకుండా తీసుకెళ్తున్నారు. ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై మోజుతో ప్రమాదాలను ఆహ్వానిస్తున్నారు. వేగ నియంత్రణపై అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకొని, కొందరు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా మరికొందరు శాశ్వత వికలాంగులుగా మారుతున్నారు.

### ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిది

- ఒంటిపూట బడి ముగిసిన తరువాత అవసరమైతే పిల్లలను మధ్యాహ్న సమయంలో బయటకు పంపకుండా చూడాలి.
- పిల్లలు ఇంట్లోనే ఎక్కువ సమయం గడిపేలా ప్రోత్సహించడంతో పాటు తల్లిదండ్రులు కూడా వారితో సమయం కేటాయించాలి.
- పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు చదివే అలవాటు కల్పించాలి.
- ఇంటి పనుల్లో చిన్నచిన్న సహాయం చేసేలా అలవాటు చేయాలి.
- పిల్లలపై కోపం ప్రదర్శించకుండా ప్రేమతో, సహనంతో మార్గనిర్దేశం చేయాలి.
- పిల్లలు బయటకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులకు తెలియజేసేలా అలవాటు చేయాలి.
- ఈత, ఎండలో ఆటలు వంటి ప్రమాదకర అలవాట్లను తగ్గించి, ఇతర ఉపయోగకరమైన కార్యకలాపాల వైపు దృష్టి మళ్లించాలి.
- కంప్యూటర్, వీడియో గేమ్స్, టీవీలకు ఎక్కువ సమయం కేటాయించకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి.

## మండే ఎండలతో జాగ్రత్త...

వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ పిల్లలు మాత్రం అవగాహన లేకుండా బడి నుంచి ఇంటికి వచ్చిన వెంటనే బయటకు వెళ్లి ఆటలాడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉన్న ఉష్ణోగ్రతలో ఎక్కువసేపు ఆడితే వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎండలు ముదిరే కొద్దీ వడగాలులు కూడా పెరిగి మరింత ప్రమాదకరంగా మారుతాయి. కాబట్టి పిల్లలు ఎండలో తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.



